క్లుప్తంగా

రైతులను ఇబ్బందిపెడితే మిల్లులు సీజ్

పొందూరు: ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బంది పెడితే మిల్లుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ వైవీ ప్రసాదరావు హెచ్చరించారు. స్థానిక తహసీల్దార్ కార్యాయలంలో అధికారులు, మిల్లర్లతో గురువారం సమీక్ష నిర్వహించారు. సివిల్ సప్లయ్ అధికారులు ప్రభుత్వ ఆదేశాలను పాటించాలన్నారు. సీఎస్‌డీటీ వెంకటేష్, మిల్లర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

హిరమండలం: ఎల్‌ఎన్‌పేట, హిరమండలం మండలాలకు శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్టు ట్రాన్స్‌కో ఏఈ జి.శంకరరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పాతపట్నం–హిరమండలం 33 కేవీ విద్యుత్ లైన్‌కు సంబంధించి జంగిల్ క్లియరెన్స్, ఇతర మరమ్మతులు చేపట్టనున్నట్టు చెప్పారు. ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్టు తెలిపారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం

ఎల్.ఎన్.పేట: జగనన్న కాలనీ ఇళ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని హౌసింగ్ ఏఈ కె.రమేష్ అన్నారు. మండలంలోని సుమంతాపురంలో ఇళ్ల నిర్మాణ పనులు గురువారం పరిశీలించారు. ఫిబ్రవరి ప్రారంభం నాటికి ఇళ్ల నిర్మాణం పనులు పూర్తి చేయాలన్నారు. మండలంలోని తురకపేట, మిరియాపల్లి, బొత్తాడసింగి, కరకవలస, దబ్బపాడు, సుమంతాపురం తదితర గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం పనులు చురుగ్గా జరుగుతున్నట్లు తెలిపారు.

బొగ్గు లారీ బోల్తా



సంఘటన స్థలంలో బోల్తాపడిన లారీ

జలుమూరు: అంధవరం పంచాయతీ ఉప్పరపేట వద్ద గురువారం ఉదయం బొగ్గులారీ బోల్తా పడింది. గ్రామస్తులు, లారీ డ్రైవర్ రమేష్ తెలిపిన వివరాల మేరకు.. విశాఖపట్నం నుంచి చత్తీస్‌ఘడ్ వెళ్తున్న బొగ్గులారీ జమ్ము వద్ద నుంచి చల్లవానిపేట మీదుగా పర్లాఖిమిడి నుంచి వెళ్లాల్సి ఉండగా.. కోమర్తి జంక్షన్ వద్ద తోవతప్పిపోయింది. ఉప్పరపేట వద్ద ఇటీవల వేసిన గ్రావెల్ రోడ్డు ఇరుకుగా ఉండడంతో పక్కకు ఒరిగిపోయింది. ఈ సమయంలో డ్రైవర్ దూకేయడంతో ప్రమాదం తప్పింది. దీనిపై ఎస్.ఐ పారినాయుడు మాట్లాడుతూ.. లారీ బోల్తా విషయంపై సమాచారం వచ్చిందన్నారు. ఫిర్యాదు రాలేదన్నారు.

బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

సరుబుజ్జిలి: బూర్జ ఐసీడీఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో మండల బాలల పరిరక్షణ సంక్షేమ కమిటీ ఎన్నిక సమావేశం ఎంపీపీ కిల్లి రమాదేవి అధ్యక్షతన గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. చైర్‌పర్సన్‌గా ఎంపీపీ, కన్వీనర్‌గా సీడీపీఓ గీత, పలువురు సభ్యులను ఎన్నుకున్నారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు రత్నాంజలి, జానకి, చైల్డ్‌లైన్ వర్కర్ రాంబాబు పాల్గొన్నారు.

నేడు రామకృష్ణాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం

సారవకోట: మండలంలోని రామకృష్ణాపురం సచివాలయ పరిధిలోని రామకృష్ణాపురం, మదనాపురం పంచాయతీల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ నిర్వహించనున్నారు. ఈ మేరకు వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, సచివాలయ సిబ్బంది పాల్గొనాలని కోరారు.

15 లీటర్ల సారా స్వాధీనం

కొత్తూరు: మండలంలోని మాతల చెక్ పోస్టు వద్ద స్థానిక పోలీసులు గురువారం తనిఖీలు నిర్వహించారు. పార్వతీపురం మన్యం జిల్లా సీతంపేటకు చెందిన సవర మల్లేశ్వరరావు 15 లీటర్ల సారా అక్రమంగా తరలిస్తుండగా పట్టుబడినట్లు ఎస్ఐ ఎం.ఎ.అహమ్మద్ తెలిపారు. సారా స్వాధీనం చేసుకున్నామన్నారు. మల్లేశ్వరరావుపై కేసు నమోదు చేశామన్నారు. కోర్టు రిమాండ్ విధించిందన్నారు.

ఆర్థికసాయం అందజేత



తోటవాడలో సాంబమూర్తి భార్యకు చెక్కును అందజేస్తున్న భువనేశ్వరి

ఆమదాలవలస రూరల్: ఆమదాలవలస నియోజకవర్గంలో నిజం గెలవాలి యాత్ర పేరిట నారా భువనేశ్వరి గురువారం పర్యటించారు. బూర్జ మండలం తోటవాడలో గేదెల సాంబమూర్తి, ఆమదాలవలస మండలం దన్నానపేటలో గొర్లె తిరుపతిరావు, పాత నిమ్మతొర్లాడలో ఆకేటి పారయ్య, గొండు ఎర్రయ్య కుటుంబాలను పరామర్శించి ఒక్కో కుటుంబానికి రూ.3 లక్షలు చొప్పున చెక్కులు పంపిణీ చేశారు. మధ్యాహ్నం 2 గంటలకు రావాల్సిన భువనేశ్వరి సాయంత్రం 5.30 గంటలకు చేరుకోవడంతో బాధిత కుటుంబ సభ్యులకు నిరీక్షణ తప్పలేదు. టీడీపీ జిల్లా అధ్యక్షుడు కూన రవికుమార్, ఎంపీ రామ్మోహన్‌నాయుడు పాల్గొన్నారు.

అక్కచెల్లెమ్మలకు చేయూత

- మహిళలకు సీఎం జగన్ ఆర్థిక తోడ్పాటు
- ఆమదాలవలస నియోజకవర్గంలో వైఎస్సార్ చేయూత ద్వారా మూడేళ్లలో రూ.95.19 కోట్లు అందజేత



పాల వ్యాపారానికి చేయూత

ఈ ఫొటోలో ఉన్న ఈమె పాల వ్యాపారం చేస్తున్న పైడి పుష్ప. ఆమదాలవలస మండలం వంజంగిపేట గ్రామానికి చెందిన ఈమెకు వైఎస్సార్ చేయూత పథకం ద్వారా మూడు విడతల్లో రూ.56,250 వచ్చింది. ఈమె భర్త వ్యవసాయ కూలీ కావడంతో ఇంటి అవసరాలకు, పిల్లల చదువులకు సరిపడేది కాదు. ఇలాంటి సమయంలో చేయూత ద్వారా వచ్చిన సొమ్ముతో పాడి ఆవులను కొనుగోలు చేసి సొంత గ్రామంలోనే పాల వ్యాపారం చేస్తున్నారు. నెలకు రూ.10 వేల వరకు ఆదాయం వస్తుందని ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఆమదాలవలస రూరల్:

మహిళా సాధికారతే ధ్యేయంగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం విప్లవాత్మకమైన చర్యలు తీసుకుంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా అక్కచెల్లెమ్మల ఆర్థికాభివృద్ధి కోసం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారు. ఈ నాలుగేళ్లలో రికార్డు స్థాయిలో లబ్ధి చేకూర్చారు. అందులో ముఖ్యంగా మహిళలందరికీ అర్హత పొందేలా వైఎస్సార్ చేయూత పథకం అమలు చేసి ఆదుకున్న ప్రభుత్వంగా దేశంలోనే గుర్తింపు పొందారు. చేయూతతో ప్రతీ మహిళలో ఆనందం విరిసేలా, వచ్చిన సొమ్ముతో ఆర్థికాభివృద్ధి సాధించేలా తోడ్పాటు అందించారు.



ప్రగతి పథంలో..

ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందిన మహిళలు చిరు వ్యాపారాలు ఏర్పాటు చేసుకుని ఉపాధి పొందుతున్నారు. మహిళా మార్టులు, పిండి మిషన్లు, చిల్లర దుకాణాలు, స్వీట్లు, తినుబండారాల వ్యాపారం, రొట్టెల తయారీ, పాల వ్యాపారం, పెరటి కోళ్లు, పశువుల పెంపకం, అగర్ బత్తీల వ్యాపారం వంటివి చేసుకుంటూ రాణిస్తున్నారు. రుణాలను కూడా సకాలంలో చెల్లించి ప్రగతి పథంలో దూసుకుపోతున్నారు.

ప్రభుత్వ సాయంతో కుటుంబానికి భరోసా

ఈ ఫొటోలో ఉన్న ఈమె ఆమదాలవలస మండలం రామచంద్రాపురం గ్రామానికి చెందిన కనకమహాలక్ష్మి స్వయం శక్తి సంఘం సభ్యురాలు ఇప్పిలి కళావతి. వీరిది నిరుపేద కుటుంబం. కళావతికి భర్త రామారావు మరణించడంతో ఇద్దరు ఆడపిల్లలను చదివిస్తూ.. వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. పెద్ద కుమార్తెకు మతిస్థిమితం సరిగ్గా ఉండదు. ఈ పరిస్థితుల్లో జగనన్న ప్రభుత్వం ద్వారా వైఎస్సార్ చేయూత పథకం ఈ కుటుంబాన్ని అందుకుంటుంది. మూడు విడతల్లో రూ.56,250 నిధులు జమ కావడంతో గ్రామంలోనే టైలరింగ్ చేసుకుంటూ.. కిరాణా దుకాణం పెట్టారు. స్త్రీనిధి ద్వారా అదనంగా మరో రూ.50 వేల రుణం మంజూరు కావడంతో వ్యాపారం చేసుకుంటూ ఆ కుటుంబం ఆనందంగా ఉంది. ప్రతి నెలా ఇంటి ఖర్చులు పోనూ రూ.15 వేలు వరకు ఆదాయం వస్తున్నందున ప్రభుత్వానికి కృతజ్ఞతలు చెబుతున్నారు. పేద కుటుంబంలో వెలుగులు నింపిన జగనన్నకు కుటుంబం అంతా రుణపడి ఉంటామని అంటున్నారు.

నాలుగేళ్లలో ఆమదాలవలస నియోజవర్గంలో వైఎస్సార్ చేయూత వివరాలు

విడత	లబ్ధిపొందిన మహిళలు	లబ్ధి పొందిన మొత్తం
మొదటి విడత	16,474	రూ.30.89 కోట్లు
రెండో విడత	16,806	రూ.31.52 కోట్లు
మూడో విడత	17,481	రూ.32.78 కోట్లు

వైఎస్సార్ చేయూత లబ్ధి ఇలా..

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు చెందిన 45 నుంచి 60 ఏళ్లలోపు ఉన్న మహిళలకు రూ.18750 చొప్పున ఇప్పటివరకు మూడు విడతల్లో ఒక్కో మహిళకు రూ.56,250 ప్రభుత్వం నేరుగా వారి ఖాతాలకు జమ చేసింది. మరో నాలుగో విడత ఈ ఏడాది ఫిబ్రవరిలో రూ.18750 జమ చేయనుంది. దీనివల్ల ఒక్కో మహిళలకు వైఎస్సార్ చేయూత ద్వారా మొత్తం రూ.75 వేలు లబ్ధి చేకూర్చడం జరుగుతుంది. వ్యాపారం కోసం వైఎస్సార్ చేయూత లబ్ధిదారులకు స్వయం శక్తి సంఘాల ద్వారా అదనంగా రూ. 50 వేల వరకు స్త్రీనిధి రుణాలను మంజూరు చేయనున్నారు.

సీఎం జగన్‌తోనే సుపరిపాలన

- శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం
- గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన



రావివలసలో ప్రభుత్వ పథకాలు గురించి వివరిస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

సరుబుజ్జిలి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే సుపరిపాలన సాధ్యమని శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. మండలంలోని రావివలస, చినవెంకటాపురం గ్రామాల్లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గురువారు నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. సచివాలయం వ్యవస్థ ద్వారా అందుతున్న సేవల పట్ల ఏమైనా ఇబ్బంది ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రజల నుంచి వచ్చిన పలు సమస్యలకు అధికారులతో మాట్లాడి పరిష్కారమార్గం చూపించారు. మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాలసత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీ జీవీ శివానందమూర్తి, పార్టీ మండల కన్వీనర్ బెవర మల్లేశ్వరరావు, కొత్తకోట పీఏసీఎస్ చైర్మన్ కొవిలాపు చంద్రశేఖర్, రావివలస, పాలవలస సర్పంచ్‌లు వండాన కృష్ణ, గజ్జన మోహనరావు, పార్టీ నాయకులు గురుగుబెల్లి గణేశ్వరరావు, బొంగు వెంకట సత్యనారాయణ, బద్రి రామారావు, ఎంపీడీఓ పీవీ మురళీమోహన్‌కుమార్, ఈఓపీఆర్డీ ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు స్పీకర్ పర్యటన

సరుబుజ్జిలి: మండల కేంద్రంలో శుక్రవారం శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం పర్యటించనున్నారు. ప్రభుత్వం నూతనంగా మంజూ రు చేసిన పింఛన్లు, పెంచిన పింఛన్లును పంపి ణీ చేయనున్నట్లు ఎంపీడీఓ పీవీ మురళీమోహన్‌కుమార్ గురువాన్నొక ప్రకటనలో వెల్లడించా రు. ఈ కార్యక్రమానికి అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు హాజరుకావాలన్నారు.

పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాలి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

పాతపట్నం: వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి పిలుపునిచ్చారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కొత్తూరు, హిరమండలం మండలం నాయకులు, కార్యకర్తలతో గురువారం సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న రోజుల్లో ప్రతీ నాయకుడు పార్టీ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పాలవలస రాజశేఖర్ మాట్లాడుతూ.. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పాతపట్నం నియోజకవర్గంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థిని అత్యధిక మెజార్టీతో గెలిపించి, సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి బహుమతిగా అందించాలన్నారు. రెడ్డి శ్రావణ్, కొత్తూరు జెడ్పీటీసీ సభ్యురాలు భాగ్యవతి, రెగిడి ఆమదాలవలస జెడ్పీటీసీ సభ్యురాలు పాలవలస ఇందుమతి, కొత్తూరు, మెళియాపుట్టి, హిరమండలం పీఏసీఎస్ అధ్యక్షులు సూర్యనారాయణ, బాలరాజు, సురేష్, పార్టీ మండల అధ్యక్షులు ప్రదీప్, ప్రసాదరావు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

సమ్మె వీడి విధుల్లో చేరండి



అంగన్‌వాడీ కార్యకర్తలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణదాస్

సారవకోట: అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందని, సమ్మె వీడి విధుల్లో చేరాలని నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ గురువారం సూచించారు. స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలతో మాట్లాడారు. ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి ప్రతి ఒక్కరికీ మేలు చేస్తోందని, అంగన్‌వాడీల సమస్యలు సైతం పరిష్కరించేందుకు సిద్ధంగా ఉందన్నారు. వేతనాలు పెంచాలనే డిమాండ్‌పై ముఖ్యమంత్రితో ఉన్నతాధికారులు, మంత్రులు చర్చిస్తున్నారని, దీనిపై సానుకూలమైన స్పందన వస్తుందన్నారు.

అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట



సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న అధికారులు, నాయకులు

కొత్తూరు: అభివృద్ధి, సంక్షేమానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పెద్దపీట వేశారని గ్రామ సచివాలయం మండల కన్వీనర్ గండివలస ఆనందరావు అన్నారు. లబ్బ గ్రామ సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సచివాలయం పరిధిలో ప్రభుత్వ పలు సంక్షేమ, అభివృద్ధి పథకాల కోసం రూ.12.79 కోట్లు ఖర్చు చేసిందన్నారు. సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. సర్పంచ్‌లు తులాల రాజకుమారి, లోది, ఈఓపీఆర్డీ కృష్ణారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు తులాల తులసి, పి.అశోక్ కుమార్, బొమ్మాలి నగేష్, ఎస్.రాజా, గ్రామ సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రైతులకు ఇబ్బంది కల్పించొద్దు

సరుబుజ్జిలి: కొంతమంది మిల్లర్లు రైతుల వద్ద ప్రతీ బస్తాకు కొంతమేర ధాన్యం అదనంగా ఇస్తే తప్ప.. అన్‌లోడ్ చేయడంలేదని కొత్తకోట ఎంపీటీసీ సభ్యుడు సురవరపు సింహాచలం అన్నారు. ఎంపీపీ కిల్లి రమాదేవి అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. అధికారులు శాఖలవారీగా చర్చ నిర్వహించారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో మిల్లర్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని సభ దృష్టికి సభ్యులు తీసుకువచ్చారు. కొన్నిచోట్ల ధాన్యం తూకాల్లో కూడా భారీగా మోసాలు జరుగుతున్నాయన్నారు. మండల ప్రత్యేకాహ్వానితుడు కిల్లి వెంకటగోపాల సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యుడు సురవరపు నాగేశ్వరరావు, ఆమదాలవలస వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బెవర కృష్ణవేణి, వైస్ ఎంపీపీ శివానందమూర్తి, ఎంపీడీఓ మురళీమోహన్‌కుమార్, తహసీల్దార్ లక్ష్మీనారాయణ, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

వైఎస్సార్ బీమా అందజేత



బీమా సొమ్ము అందజేస్తున్న సచివాలయ సిబ్బంది, నాయకులు

సారవకోట: మండలంలోని బుడితి గ్రామానికి చెందిన శిమ్మ శాంతి ఇటీవల మృతి చెందారు. ఆ కుటుంబ సభ్యులకు రూ.లక్ష వైఎస్సార్ బీమా మంజూరైంది. దహన సంస్కారాల కోసం రూ.10 వేలు ఇదివరకే అందజేశారు. మిగిలిన రూ.90 వేలను గురువారం అందించారు. డీఎల్‌డీఏ చైర్మన్ నక్క తులసీదాస్, వైఎస్సార్‌సీపీ నాయకులు నిక్కు రాజశేఖర్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

మాట నిలబెట్టుకున్న వ్యక్తి సీఎం జగన్

- పెంచిన పింఛన్ల పంపిణీలో స్పీకర్ తమ్మినేని సీతారాం, ఎమ్మెల్యేలు ధర్మాన కృష్ణదాస్, రెడ్డి శాంతి



బూర్జ: పింఛన్లు పంపిణీ చేస్తున్న స్పీకర్ తమ్మినేని సీతారాం

బూర్జ: అర్హతే ప్రామాణికంగా ప్రతీఒక్కరికీ సంక్షేమ పథకాలు అందుతున్నాయని శాసన స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. కొల్లివలస గ్రామ రెసిడెన్సియల్ స్కూల్ ఆవరణలో కొత్తగా మంజూరైన 275 పింఛన్లు, పెంచిన రూ.3000 వేల పింఛన్లను గురువారం పంపిణీ చేశారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి తమ్మినేని చిరంజీవి నాగ్, ఎంపీపీ కర్నేన దీప, జెడ్పీటీసీ సభ్యుడు బెజ్జిపురపు రామారావు, మండల ప్రత్యేక ఆహ్వానితుడు కర్నేన నాగేశ్వరరావు, పార్టీ మండల అధ్యక్షుడు ఖండాపు గోవిందరావు, వైస్ ఎంపీపీలు బుడుమూరు సూర్యారావు, కరణం కృష్ణమూర్తినాయుడు, పీఏసీఎస్ అధ్యక్షుడు బగాది నారాయణమూర్తి, ఎంపీడీఓ ఎం.రవీంద్రబాబు, తహసీల్దార్ ఎస్.రమణారావు తదితరులు పాల్గొన్నారు.

సారవకోటలో..

సారవకోట: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందజేస్తున్నట్లు నరసన్నపేట ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండల పరిషత్ సమావేశ మందిరంలో కొత్తగా మంజూరైన 95 పింఛన్లు, జనవరి నెల నుంచి అందిస్తున్న రూ.3,000 పింఛన్లను గురువారం పంపిణీ చేశారు. సారవకోట మండలంలో 8,561 పింఛన్లను అందిస్తున్నామని, దీని కోసం ప్రతి నెలా రూ. 2,56,83,000 ప్రభుత్వం మంజూరు చేస్తుందన్నారు. ఎంపీడీఓ రాంబాబు, పోలాకి జెడ్పీటీసీ ధర్మాన కృష్ణచైతన్య, డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ మండల కమిటీ అధ్యక్షుడు వరుదు వంశీకృష్ణ, పార్టీ మహిళా విభాగ జిల్లా అధ్యక్షురాలు చింతాడ మంజు, డీఎల్‌డీఏ చైర్మన్ నక్క తులసీదాస్, వైస్ ఎంపీపీలు గుణుపురం రామారావు, ఎడ్ల అసిరయ్య, సారవకోట పీఏసీఎస్ చైర్మన్ గెల్లంకి వెంకటరావు, సర్పంచ్‌లు కొండాల బాబూరావు, ఇసై షణ్ముఖరావు, సాదు సతీష్, జన్ని సంధ్య, అనిరుద్రుడు, శ్యామసుందరరావు పాల్గొన్నారు.

పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలి..

వైఎస్సార్‌సీపీ బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్ సూచించారు. వడ్డినవలసలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టీ సాధించేందుకు ప్రతీ ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని పిలుపునిచ్చారు.

మెళియాపుట్టిలో..



మెళియాపుట్టి: సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే రెడ్డి శాంతి

మెళియాపుట్టి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకుని పింఛన్లను పెంచారని పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు. స్థానిక మండల పరిషత్ ఆవరణలో పెంచిన పింఛన్లను (రూ. 3000) గురువారం పంపిణీ చేశారు. పేద, బడుగు, బలహీన వర్గాల ఉన్నతికి కృషిచేస్తున్న వ్యక్తి సీఎం జగన్ అని కొనియాడారు. సీఎం జగన్ చిత్రపటానికి లబ్ధిదారులతో కలిసి క్షీరాభిశేకం చేశారు. జెడ్పీటీసీ గూడ ఎండయ్య, వైఎస్సార్‌సీపీ మండల నాయకులు పల్లియోగి, ఉదయ్‌కుమార్, పి.జయమునిరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు బాలరాజు, ఎంపీడీఓ చంద్రకుమారి, తహసీల్దార్ సరోజిని, ఏఓ తిరుపతి పట్నాయక్, ఏపీఎం లలిత, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

పాతపట్నంలో..

పాతపట్నం: పాతపట్నం–1 గ్రామ సచివాలయం వద్ద రూ.3 వేలకు పెంచిన పింఛన్లను ఎమ్మెల్యే రెడ్డి శాంతి గురువారం ప్రారంభించారు. పింఛన్‌దారులు, వైఎస్సార్‌సీపీ నాయకులతో కలిసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఎంపీపీ దోర సావిత్రి, పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.ప్రదీప్, సచివాలయ మండల కన్వీనర్ వై.సూర్యం, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు జి.అప్పన్న, ఎంఎస్ఎంఎస్ఈ రాష్ట్ర డైరెక్టర్ వెంకటరమణ, నాయకులు పనుకు మోహన్, ఈఓ కూర్మారావు పాల్గొన్నారు.



సారవకోట: పింఛన్లను అందజేస్తున్న ఎమ్మెల్యే ధర్మాన కృష్ణదాస్

176 నూతన పింఛన్ల మంజూరు

కొత్తూరు: మండలంలోని 27 గ్రామ సచివాలయాల పరిధిలో 176 మందికి పింఛన్లు మంజూరయ్యాయని ఎంపీడీఓ ఎం.పావని గురువారం తెలిపారు. ఇంతవరకు మండాలనికి 10,952 పింఛన్లు వస్తున్నాయన్నారు. బలదలో 6, బమ్మిడిలో 6, దిమిలిలో 5, గొట్టిపల్లిలో 5, గూనభద్రలో మూడు, గురండిలో 6, కడుములో 8, కర్లెమ్మలో 9, కొత్తూరు గ్రామ సచివాలయం–1లో 6, కొత్తూరు–2లో 10, కుంటిభద్రలో 16, కురిగాంలో 8, లబ్బలో 3, మదనాపురంలో 6, మాకవరంలో 4, మాతలలో 10, మెట్టూరు–1లో 9, మెట్టూరు–2లో 5, మెట్టూరు–3లో 2, నేరడిలో 5, నివగాంలో 8, ఓంద్రుజోలలో 5, పారాపురలో 11, పొనుటూరులో 7, సిరుసువాడలో 4, సోమరాజపురంలో 5, వసపలో 4 పింఛన్లను ప్రభుత్వం మంజూరు చేసినట్లు తెలిపారు.

గ్రంథాలయానికి పుస్తకాల వితరణ

కొత్తూరు: స్థానిక శాఖా గ్రంథాలయానికి మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితుడు అంపిలి ప్రశాంత్‌కుమార్ రూ.5 వేల విలువ చేసిన పుస్తకాలను గ్రంథాలయాధికారి ఇందిరకు గురువారం అందజేశారు. ఇటీవల గ్రూప్–2 ఉద్యోగాల నియామకానికి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసినందున నిరుద్యోగులకు ఉపయోగపడేందుకు పుస్తకాలు అందజేసినట్లు తెలిపారు. కర్లెమ్మ మాజీ సర్పంచ్ పడాల వెంకటకృష్ణ పాల్గొన్నారు.